GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

గురువారం , జులై 10, 2025 పేజీలు 3

## బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**టి మీడియా, జులై9,ఖమ్మం :** ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి యూత్ (పీఎస్ఆర్ యూత్) నాయకుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండురోజుల క్రితం జరిగిన కమిటీ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి అనంగు అనుచరుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. తాను దైవంగా భావించే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) ఆశీస్సులు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సహకరంతోనే ఈ పదవి తనను వరించినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదలు తెలిపారు.



# సమ్మె విజయవంతం

## -పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్పీ భారీ ర్యాలీ



### -మద్దతు తెలిపిన ఉద్యోగులు, వ్యవసాయ, రైతు సంఘాలు

**టీ మీడియా జూలై 9, ఖమ్మం:** భారతదేశ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా సమ్మెని, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ తరఫున సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బీజేపీ కార్మిక చట్టాలను మారుస్తోందన్నారు. పని పరిస్థితి బాగోలేకపోతే గతంలో అందరం కలిసి సమ్మె కట్టే అవకాశం ఉండేది అన్నారు. జీతం సరిపోకపోతే..కష్టం వస్తే ఒక్కళ్లం పోరాడలేం కాబట్టి సంఘం ఉండాలన్నారు. కానీ అటువంటి సంఘాలనే తీసివేసే పరిస్థితి ఉందన్నారు. సమ్మె చేసే హక్కును కాలరాస్తున్నారని చెప్పారు. ఒకసారి ఉద్యోగంలో చేరితే.. పర్మినెంట్ అయితే%ూ% వృద్ధులైతే పింఛన్.. చచ్చిపోతే నష్ట పరిహారం వస్తుందన్నారు. ఇప్పుడు అవేవీ లేవన్నారు. ఉద్యోగులను పర్మినెంట్ చేసే విధానమే లేదన్నారు. ఇలా అనేక హక్కులు కాల రాశారని తెలిపారు. ఇదీ కార్మికుల సమ్మె మాత్రమే కాదు%ూ% దేశంలో అపారంగా ఉన్న రైతాంగానికి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ (ఎంఎస్పీ) కావాలనే డిమాండ్స్ కు మద్దతుగా సమ్మె సాగుతోందన్నారు. అమెరికాలో ఒక్కో రైతుకు రూ.60 వేల సబ్సిడీ ఇస్తే మన దేశంలో మోడీ ఇచ్చేది రూ.2 వేలు మాత్రమే అని తెలిపారు. మోడీ వచ్చాక 22వ కార్మిక సమ్మె అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంత రావు అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు,




జిల్లా నాయకులు వై విక్రమ్, తుమ్మవిష్ణువర్ధన్, పోన్నంవెంకటేశ్వరావు, ఎర్ర శ్రీనివాసరావు, భుక్యాశ్రీను, పి.రమ్య మెరుగు సత్యనారాయణ, బండి పద్మ, మెరుగు రమణ, జిల్లా ఉపేందర్, బండారు యాకయ్య, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ,టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య ,టి యు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్ ,టి యు సి ఐ ఖమ్మం నగర అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ , టి యు సి ఐ జిల్లా నాయకులు కంకణాల శ్రీను, టి యు సిఐ నగర నాయకులు బొమ్మ కంటి రమేష్ ,ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిదు నాగేశ్వరావు, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి పి శోభ ,పీడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు టీ ఝాన్సీ , జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి షేక్ జానీ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు.ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ బి. జి. క్లైమెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల మల్లయ్య, పిల్లి రమేష్ ,

మిగతా 3లో

## బాలిక హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు.

**టి మీడియా, జూలై 9,సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఘటన ఖమ్మం జిల్లాలో మానవత్వాన్ని మరిచిపోయే రీతిలో జరిగిన హత్య కేసులో కోర్టు కీలక తీర్పు చెప్పింది. సభ్యసమాజం తలదించుకునేలా ఉన్న ఈ సంఘటనలో సత్తుపల్లి కోర్టు ఇద్దరికి జీవిత ఖైదు శిక్ష విధించింది. వివాహేతర సంబంధం కాపాడుకోవాలనే ఆరాటంతో ఒక తల్లి తన కన్న కూతురిని హత్య చేయడమే కాక, మూడో వ్యక్తిపై నింద మోపే ప్రయత్నం చేసిన ఘటన ఇది.కేసు వివరాలలోకి వెలితేబోనకల్లు మండలానికి చెందిన పాలెపు హరికృష్ణకు సునీత అనే మహిళతో వివాహం అయింది . ఈ దంపతులకు ఓ కుమార్తె జన్మించింది. బా.కొద్ది కాలంగా సునీత, తన మామ నరసింహారావుతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నది. భర్త హరికృష్ణ ఇంట్లో లేని సమయంలో వీరిద్దరూ గడిపే సమయాన్ని బాలిక చూసింది. ఈ విషయం బయటకు వస్తే తమకు ప్రమాదం ఉందని గ్రహించిన తల్లి సునీత, తన మామతో కలిసి కిరాతక పథకం సిద్ధం చేసింది.ఒక రాత్రి బాలిక నిద్రలో ఉన్న సమయంలో సునీత, నరసింహారావుతో కలిసి బాలికపై దాడికి దిగారు. బాలిక కాళ్లు, చేతులు కట్టేసి, వైరుతో గొంతు బిగించి హత్య చేశారు. అనంతరం ఈ హత్యను ఫిట్స్‌తో క్రిందపడి మరణించినట్టు నాటకం ఆడారు. బాలికను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఖమ్మం ఆసుపత్రిలో వైద్యులు బాలిక మరణించిందని

మిగతా 3లో

## గురు పౌర్ణమి శుభాకాంక్షలు

**-మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

**టీ మీడియా జూలై 9, ఖమ్మం :**



బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే అత్యున్నతమని, మనకు బుద్ధి, జ్ఞానం ఇచ్చే వారు గురువులేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు. బాల్యంలో మన లక్ష్యాన్ని ఏర్పరచడంలో, జీవన మార్గాన్ని చూపడంలో గురువు పాత్ర అమోఘమైనదని గుర్తుచేశారు. మంచి పౌరులుగా ఎదిగేందుకు, నైతిక విలువలు అలవాటుకు గురువులు మార్గదర్శకులవుతారని తెలిపారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవంతో ఉండాలని, వారి మార్గదర్శకత్వాన్ని పాటించాలన్నారు. గురుపౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమకు జ్ఞానం ఇచ్చిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక బోధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.

## మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన...

**- మండలాల వారీగా క్యాంపులు**

**-అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**టీ మీడియా జూలై 9, కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించు మెగా ఆధార్ క్యాంపును అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట



అందుబాటులో ఉండటంతో పెద్ద ఎత్తున ప్రజలు మెగా ఆధార్ క్యాంపుకు విచ్చేసి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మెగా ఆధార్ క్యాంపు కు ప్రజలు తరలివచ్చారని, వారికి అనుగుణంగా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి బృంద సభ్యులు ఆదార్ సమస్యలపై తగిన పరిష్కారాలు చూపించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆధార్ నవీకరణ మరియు సవరణకు వస్తున్నందువలన ప్రతి మండలంలో షెడ్యూల్ వారిగా ఆధార్ క్యాంపులుప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 23

మిగతా 3లో

## పొంచి ఉన్న పెను ప్రమాదం



**-ఎండిన చెట్లు కూలితే తప్పని భారీ నష్టం**

**టీ మీడియా,జులై9,సింగరేణి(కారేపల్లి):**
మండల కేంద్రంలో గల స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఉన్న ఎండిన చెట్లుతో పొంచి ఉన్న పెను ప్రమాదం. స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వైపు వెళ్ళు రహదారికి పక్కనే ఉన్న అటవీశాఖ కార్యాలయంలో ఎండిపోయిన భారీ చెట్ల వల్ల గ్రామంలోకి సరఫరా అవుతున్న 11 కెవి ,240 ఎల్ టి విద్యుతులైన్లు, ట్రాన్ఫార్మర్లు ఉండడంతో ఎండిన చెట్టు కూలితే భారీ నష్టం సంభవించే ప్రమాదం లేకపోలేదు. అసలే వర్షాకాలం ఈదురుగాలులు తో నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో వ్యాపారస్తులు, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని వాపోతున్నారు. గతంలో అటవీశాఖ కార్యాలయంలో పెరిగిన భారీ వృక్షాలు కూలిపోయి ప్రభుత్వ, ప్రజలకు సంబంధించిన ఆస్తులకు భారీ నష్టం వాటిలిందని స్థానికులు తెలుపుతున్నారు. విద్యుత్ శాఖ, అటవీశాఖ అధికారులు ఎండిన చెట్లను తొలగించక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఎండిన చెట్ల వల్ల పొంచి ఉన్న ప్రమాదాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

## రోడ్డుపై బైఠాయించిన మున్నేరు ముంపు ప్రాంత ప్రజలు

**టి మీడియా, జులై9,ఖమ్మం**



:స్థానిక 48వ డివిజన్ లోని పద్మావతి నగర్,వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, సారథి నగర్ ప్రాంత ప్రజలు గతమున్నేరు ప్రవాహంతో సర్వసం కోల్పోయి రోడ్డున పడిన పరిస్థితి!.వర్షాకాలం అంటేనే ఆ ప్రాంత ప్రజల గుండెల్లో భయభ్రాంతులను నెలకొంటున్న పరిస్థితుల్లో ఒకవైపు అసంపూర్తిగా ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంతోనే సతమతమవుతున్న తరుణంలో ప్రభుత్వ అనాలోచిత గోళ్ళ పాడు ఛానల్ ఆధునికరణతో ప్రభుత్వ ఆసుపత్రి, నుంచి మామిళ్ళగూడెం ప్రాంతాల మీదుగా వచ్చే మురుగునీరును క్రింది భాగానికి కాకుండా పై ఎత్తు గోడౌన్ వైపు మళ్లించే దిశగా చేస్తున్న కాలువ నిర్మాణ పనుల వలన మున్నేరు వరద తోనే అతలాకుతలమైతున్న మా జీవన పోరాటానికి ఈ గోళ్లపాడు ఛానల్ నిర్మాణంతో మా ఇల్లు పూర్తిస్థాయిలో మునిగిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ముకుమ్మడిగా డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక బైపాస్ రోడ్డు పైనిర్వాసితులు కుటుంబ సమేతంగా మహిళలు, పిల్లలతో రోడ్డుపై నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ సమస్యపై తక్షణమే అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి పునరాలోచన చేసి ప్రజలకు న్యాయం చెయ్యాలని న్యాయం చేయకపోతే వేరాదిమందితో భవిష్యత్తులో రోడ్డుపై బైఠాయించి నిరాహార దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించినారు . ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా, కునుపూరి మహేష్, మధు, మోటే కుమార్, తోకల ప్రభాకర్,ఆకుల సత్యం, నిమ్మల నవీన్, బ్యాటరీ గౌస్, ఎలక్ట్రీషియన్ గౌస్,చేతి శ్రీను, ఉపేందర్, ప్రభాకర్, సాగర్ అయ్యగారు విజయ్,రామకృష్ణ,వెంకటేష్, గురుస్వామి, వీర స్వామి, మేరీ శారద,వేలాది మంది నిర్వాసితులు పాల్గొన్నారు.



## వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి : గిరిజన సంఘం

**టీ.మీడియా.జూలై9.చింతూరు:**
ఎన్నోఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఆదివాసి విద్యార్థులకు మాతృభాషలో విద్యాబోధన సాంస్కృతిక పాటలు ఆటలు నేర్పిస్తున్న కోయ భాషా వాలంటీర్లను విధుల్లోనికి తీసుకోవాలనీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సిసం సురేష్ డిమాండ్ చేశారు .బుధవారం నాడు ఐటిడిఏ ఏపీవో గారికి భాషా వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని కనీస వేతనం చెల్లించాలని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని భాష వాలంటీర్లు గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సీసం సురేష్ అందించారు. విద్యపై విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా మాతృభాష అయిన కోయ భాషను సాంస్కృతి సంప్రదాయాలను అందిస్తున్నారని తక్షణమే వారిని విధుల్లోకి తీసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో కోయ భాషవాలంటీర్స్ మడకం దారమ్మ, వెంకటేష్, ఎస్ కుమారి, సీతామహాలక్ష్మి, ఎం కుమారి, రామారావు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సన్నాహాలు

**- అధికారులతో అవగాహన సదస్సు**

**- 200 చెల్లిస్తే ఇసుక కూపన్లు జారీ**

**- తహాశీల్దార్**

**టీ మీడియా జూలై 9 ముదిగొండ**
:ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మించేందుకు సన్నాహాలు వేగవంతం చేసింది. ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందజేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసేలా ప్రణాళిక అమలు చేస్తోంది ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మండలంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికాగా, ఓ మోడల్ ఇంటి నిర్మాణం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా మండల కేంద్రంలో రూ.5లక్షలతో అధికారులు ఓ మోడల్ ఇంటిని నిర్మించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై బుధవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సెక్రటరీలు,సుతారి మేస్త్రీలు,కార్మికులతో మండల స్థాయి అధికారుల బృందం వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు.లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఆర్థిక సహాయంతో 450 ఎస్ఎఫ్టి వరకు 600 వరకు ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకోవాలని 5 లక్షల వరకే ప్రభుత్వం ఇస్తుందని గృహ నిర్మాణ శాఖ ఉప కార్య నిర్వహణాధికారి సాయిరాం రెడ్డి మరియు అధికారులు సూచించారు. అనంతరం తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా అవసరమైన ఇసుక సరఫరాపై దృష్టి సారిస్తామని లబ్ధిదారులకు ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరమో హౌజింగ్ శాఖ ఏఈ గుర్తించి ఇచ్చే లేఖ ఆధారంగా తహశీల్దార్ కార్యాలయంలో కూపన్ జారీ చేస్తామని తెలిపారు.ఈ కూపన్ ఆధారంగా మూడు రోజుల్లోగా మండలానికి కేటాయించిన రీచ్ నుంచి ఇసుక తరలించుకోవాలని చెప్పారు. రీచ్ల నిర్వహణ బాధ్యత మహిళా సంఘాలకు



అప్పగించగా లబ్ధిదారులు ప్రతీ ట్రాక్టర్ లోడ్ ఇసుకకు రూ.200 తహసీల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో రూ.100 మహిళా సంఘాలకు, గ్రామపంచాయతీ, గ్రామీణ అభివృద్ధి శాఖకు రూ.50 చొప్పున అందుతాయని చెప్పారు. కాగా, ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే రీచ్ల నుండి ఇసుక తరలింపునకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,గృహ నిర్మాణ శాఖ ఉప కార్య నిర్వహణాధికారి సాయిరాం రెడ్డి, ఎంపీడీఓ బండి భాస్కర్ రావు, ఏఈ బి సతీష్,ఎంపీఓ.వాల్మీకి కిషోర్ పాల్గొన్నారు.

## కుమార్తె జన్మదినం సందర్భంగా నోట్ బుక్ లు పంపిణీ

**టీ మీడియా జూలై 9 పాలేరు పతినిధి:**



తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా ప్రాథమిక పాఠశాలలో యువజన కాంగ్రెస్ నాయకుడు గుగులోత సురేష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్థిష్టమైన ప్రణాళికతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు తన కుమార్తె హేమశ్రీ జన్మదినం సందర్భంగా బచ్చోడు తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సతీమణి భూమికతో కలిసి నోట్ బుక్ ల పంపిణీతో పాటుగా అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించి విద్యార్థులకు,గురువులకి, పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ మౌళిక వసతులను కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన పోరాట సమితి నాయకులు రవి నాయక్,వినోద్ నాయక్,వీరన్న నాయక్,దేవ్ సింగ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి విధ్యాసాగర్, ప్రధానోపాధ్యాయురాలు రజినీ,సిబ్బంది,తదితరులు ఉన్నారు

## సేవ, సుపరిపాలన ప్రధాని మోదితోనే సాధ్యం

**బిజెపి రాష్ట్ర నాయకులు -దేవకీ వాసుదేవరావు**



**టీ మీడియా జూలై 9, పాలేరు పతినిధి:**
కూసుమంచి మండల కేంద్రంలో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ 11 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని సేవ,సుపరిపాలన పేదల సంక్షేమమే ధ్యేయంగా నీతి నిజాయితీతో న్యాయబద్ధమైన పాలనను దేశ ప్రజలకి అందిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు అన్నారు.వికసిత్ భారత్ 11 ఏళ్ల అమృతకాల సేవ సుపరిపాలనలో ప్రజా సంక్షేమ,పర్యావరణం కోసం భవిష్యత్తు తరాల ఆరోగ్యానికి ఆధారమైన మొక్కల పెంపకాన్ని అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రవాదం,ఉగ్రవాదం అణచివేయడంతో పాటుగా దేశ భద్రత, సమగ్రతను కాపాడుకుంటూ రాజీలేని విధానంతో ప్రజల మన్ననలను మోది పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు ఆడెపు మధు,గంజి ఉదయ్,మండల నాయకులు సోమనపల్లి వెంకన్న, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక సమ్మె.

**టి మీడియా, జులై 9, కొణిజర్ల**



:దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో కొణిజర్ల మండలంలో సమ్మె నిర్వహించారు . మండలంలోని ప్రభుత్వం విద్యా సంస్థలు బ్యాంకింగ్ రంగ సంస్థలను బందు చేసేరు.ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని, పంచాయతీ కార్మికులకు ఆశ వర్కర్లకు కనీస వేతనం 29 వేల రూపాయలు చెల్లించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలనే డిమాండ్ల డిమాండ్ చేశారు. అనంతరం మండల డిప్యూటీ తహసిల్దార్ రాముకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బాబు, యాస వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్ల కుతుమ్బరావు, పాశం అప్పారావు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి.: సీఐటీయూ

**టీ.మీడియా,జూలై9,చింతూరు:**



దేశవ్యాప్తంగా సమ్మె పిలుపునివ్వడం జరిగింది దాంట్లో భాగంగా చింతూరు మండల కేంద్రంలో భారీ ఎత్తున అన్ని రంగాల కార్మికులతో బస్టాండ్లో సభ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్మికుల సమ్మెకి ప్రజా సంఘాలు యుటిఎఫ్ గిరిజన సంఘం మహిళా సంఘం( ఐద్వా ) మద్దతు ఇవ్వడం జరిగింది.అనంతరం ఈ సభలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పండా కృష్ణయ్య గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ సిఐటియూ మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయి. పని గంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం ఉపసరించుకోవాలని. విశాఖ ఉక్కు సహ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ ఆపాలి. కొత్త లేబర్ కోడ్ సొమ్ములు ఆపాలని కార్మికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని. అన్ని రంగాలకు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా చింతూరు బస్టాండ్ లో సభ అనంతరం చింతూరు సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం సమ్మె ముగించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి మొట్టుమ్ రాజయ్య.అధ్యక్షులు కారం నాగేశ్వరావు. కారం సుబ్బారావు.మనోజ్. దిలీప్.మహిళా సంఘం అధ్యక్షులు మడివి శ్రీదేవి.అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి నూక రత్నం. ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షులు రవ్వ వీరమ్మ. వివో ఏ జిల్లా అధ్యక్షులు గొర్రె లక్ష్మయ్య. మధ్యాహ్న భోజన కార్మికులు పుష్ప. స్కూల్ శానిటైజర్ వర్కర్ యూనియన్ నాయకులు సురేష్, సుజాత. ఫీల్డ్ అసిస్టెంట్ కుంజా రామరాజు. గ్రామపంచాయతీ మడకం రాములమ్మ . జిసిసి హమాలి స్వామి. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## మత్తు పదార్ధాలకు బానిస కావద్దు

**-సి. ఐ దుర్గాప్రసాద్.**

**టీ మీడియా,జూలై9,చింతూరు:**
విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని చింతూరు సి. ఐ తెల్లం. దుర్గా ప్రసాద్, ఎస్సై పి. రమేష్ పిలుపునిచ్చారు. ఎర్రం పేట లోని ఏపీఆర్ స్కూలు, కళాశాల విద్యార్థులకు ఈ మేరకు అవగాహన కల్పించారు. విద్యార్థులు గుట్కాలు, గంజాయి, పొగాకు తో తయారయ్యే వస్తువులకు దూరంగా ఉండాలని, అవి వాడితే క్యాన్సర్ బారిన పడతారని తెలిపారు. పాఠశాల, కళాశాలల కు 100 మీటర్ ల వరకు ప్రభుత్వం సేఫ్ జోనుగా ప్రకటించిందని పేర్కొన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లోని చిల్లర దుకాణాలు, పాన్ షాపుల్లో, ఎక్కడైనా పొగాకు నిషేధిత వస్తువులైన గుట్కా, గంజాయి, సిగరెట్లు తదితర వస్తువులు అమ్మితే కేసులు పెడతామని ఎస్ఐ హెచ్చరించారు. సందర్భంగా ఈగల్ టీమ్ లను ఏర్పాటు చేశారు. ఎర్రం పేటలో ఉన్న పాన్ షాపులను, దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు, పోలీస్ సిబ్బంది, పాఠశాల,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



